ఘనంగా ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కోదాడ రూరల్, మే 22 : మండల పరిధి యర్రవరం దూళ్ల గుట్టపై కొలువైన బాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం బుధవారం నృసింహ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, పండుస్వామి, గౌరవాధ్యక్షుడు వీరేపల్లి బ్రహ్మం, బాషబోయిన భాస్కర్ రావు, వీరేపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ వేంకటేశ్వర్లు, బెల్లంకొండ ఉపేంద్ర పాల్గొన్నారు.

నేడు యర్రవరంలో జబర్దస్త్ కళాకారుల ప్రత్యేక షో

బాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి గురువారం జబర్దస్త్ ప్రముఖ కళాకారులు రానున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ సందర్భంగా కళాకారులచే ప్రత్యేక షో ను ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించింది.

సూర్యాపేట బస్టాండ్‌లో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు

మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మీలా మహదేవ్

సూర్యాపేట అర్బన్, మే 22 : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌లో మంచినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త, హైటెక్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంట్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుధాకర్ పీవీసీ సహకారంతో ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శర్మ, డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల తనిఖీ

ఆత్మకూర్.ఎస్ : పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరశర్మ

ఆత్మకూర్ ఎస్, మే 22 : మండలంలోని నెమ్మికల్ పీజీఎఫ్ ప్రైవేట్ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరశర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎండీ హసీం, ఎంఈఓ దారాసింగ్ ఉన్నారు.

చిలుకూరు : చిలుకూరు గ్రామ పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల, నవభారత్, సాయిగ్రామర్ పాఠశాలలో పాఠశాల అనుమతులకు సంబంధించిన రికార్డులను ఎంపీడీఓ గిరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల అర్హతలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు సౌకర్యాల కల్పనను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీపుద్దీన్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

పాలకవీడు : సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

పాలకవీడు, మే 22 : అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు లబ్ధి పొందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి కావడంతో చాలా మంది అర్హులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే నూతన రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి

హుజూర్‌నగర్ : గ్రామాలతో పాటు మున్సిపల్ కేంద్రాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్ నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలను దృష్టిలో ఉంచుకుని కూలిని రూ.600 కు పెంచాలన్నారు. సమావేశంలో నాయకులు జక్కుల రమేశ్, మామిడి నరసయ్య, కొట్టు బాబు, ఊదర వెంకన్న, రామయ్య, కోటయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

PASSPORT LOST

★YATHANAPURI MURALI, S/o. Krishnaiah, R/o. 2-6/1, Urumadla (Vill), Chityal (Mandal), Nalgonda (Dist.) while I travelling from Urumadla to Chityala I Lost My Original Passport (No. L4712754). If found, please Contact: 9177899945.
NT+TT-NLG

CHANGE OF NAME & DATE OF BIRTH

I, JYOTHI, Spouse of 2591482A Naik (TS) Repaka Sreedhar Reddy, Resident of H.No. 7-4-5, Near Venkateswara Temple, Panagal, Nalgonda Town and District, Telangana State-508 001, have Changed My Name and Date of Birth from JYOTHI, on 8-7-1979 to REPAKA JYOTHI and Date of Birth on 25-7-1980 for future reference.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: దర్గపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	రామన్నపేట : 9182777638

నిరుద్యోగుల గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

● మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతనకల్, మే 22 : నిరుద్యోగుల గొంతుక ఏనుగుల రాకేశ్‌రెడ్డిని శాసన మండలికి పంపేందుకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిట్స్‌పిలానీలో ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఆయనకు కేసీఆర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారన్నారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుంటే నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తారన్నారు. అదే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేస్తే ప్రశ్నించడం పక్కన పెట్టి..ప్రభుత్వాన్ని ప్రశంసించడమే పనిగా పెట్టుకుంటారన్నారు. ఎన్నికల్లో క్వింటా ధాన్యానికి బోనస్‌గా రూ.500 చెల్లిస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు సన్నరకం వడ్లకు మాత్రమే చెల్లిస్తామని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. దొడ్డు రకం వరి సాగుచేసే వారు రైతులు కారా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు, అధికారం దక్కించుకునేందుకు మాత్రమే హామీలను కుమ్మరించారని దుయ్యబట్టారు. ఈ నెల 27న జరిగే నల్లగొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను ఆయన కోరారు. సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, వైస్ ఎంపీపీ జక్కి పరమేశ్, మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు గాజుల తిరుమల రావు, మహేశ్వరం మల్లికార్జున్, చూడి లింగారెడ్డి, గుగులోతు నర్సింగ్‌నాయక్, బిక్కి బుచ్చయ్య, గాడ్డుల లింగరాజు, తాడూరి సైదులు, సురేందర్‌నాయక్, మన్నెం రమేశ్, మొగుళ్ల వెంకన్న, పులుసు వెంకన్న, యాదగిరి, విజయ్‌కుమార్, విద్యాసాగర్, కరుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు నేడు కేసీఆర్‌నే కోరుకుంటున్నట్లు తెలిపారు. పదేండ్లలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే తప్ప ఐదు నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని ఎద్దేవ చేశారు. రూ.4 వేల పింఛన్, 2 లక్షల ఉద్యోగాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరుగాలంటే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, శ్రీశైలం యాదవ్, తునికి సాయిలు, దొంగరి శ్రీను పాల్గొన్నారు.

మద్దిరాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు. మండల ప్రజా పరిషత్, తాసీల్దార్ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, శిరంశెట్టి వెంకన్న, దామెర్ల వెంకన్న, లావుడ్య వెంకన్న, ఏలేటి మల్లారెడ్డి, భూసాని ఉమామహేశ్వర్, మల్లు కలింగారెడ్డి, మల్లాల నర్సయ్య, ఫరీద్, భూతం మల్లయ్య పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలవెంకట్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ ఒక ప్రకటనలో కోరారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే అధికార పార్టీని ప్రశ్నించే వారు కావాలని కావునా రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు.

మద్దిరాల : తాసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రజాక్

మట్టపల్లి లక్ష్మీనరసింహుడికి ఎదుర్కోలు ఉత్సవం

మఠంపల్లి : స్వామివారికి మధుపర్క పూజ నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, మే 22 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాల ప్రత్యేక పూజలు బుధవారం శాస్త్రోక్తంగా కొనసాగాయి. తిరుకల్యాణోత్సవాల్లో భాగంగా దేవాలయ అర్చకులు తెల్లవారుజామున సుప్రభాతం, ప్రాతఃకాలార్చన, శ్రీధృవస్వామి వారికి పంచామృతాభిషేకం, ద్రవిడ ప్రబంధ సేవాకాలయం, మల్లికా పుష్ప సహస్ర నామార్చన, లక్ష మల్లికా పుష్పపూజ, ఉత్సవ మూర్తులకు ఎదుర్కోలు ఉత్సవం (మధుపర్క పూజ) కార్యక్రమాలను ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన ఆగమప్రవర శ్రీమాన్ బొర్ర వెంకట వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12-30 గంటలకు మహా నివేదన, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 4 గంటలకు నాదస్వర కచేరి, 5 గంటలకు భక్తి సంగీతం, సంగీత విభావరి, 8 గంటలకు హరి కథ, 10-30 గంటలకు లక్ష్మీ నరసింహ నామ సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, కుమ్మరి కుంట్ల బదిరీ నారాయణచార్యులు, ఆంజనేయచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, అనంతాచార్యులు, కుమ్మరికుంట్ల నర్సింహాచార్యులు పాల్గొన్నారు.

జ్వాలా నరసింహస్వామి కల్యాణం

చిలుకూరు, మే 22 : చిలుకూరు గ్రామ శివారులోని పొలాల్లో గల జ్వాలా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పీఠలపై కూర్చొని స్వామివారి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సిరికొండ పృథ్వీ, భక్తులు పాల్గొన్నారు.

ఉండ్రుడొండ లక్ష్మీనరసింహుడి కల్యాణం

చివ్వెంల : మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆరుట్ల రవికుమారాచార్యులు, అరవిందాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా దొంగ అరెస్ట్

● బంగారు ఆభరణాలు, 30 వేల నగదు స్వాధీనం

కోదాడ రూరల్, మే 22 : మహిళా దొంగను పట్టణ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పట్టణ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... బస్సులో ప్రయాణిస్తున్న మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళ వద్ద నుంచి గత నెల 18న రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కావలి మండలం బుడంగుంట గ్రామానికి చెందిన కర్రెద్దుల లలిత అపహరించింది. బుధవారం పట్టణంలో బంగారు దుకానాల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ విషయం బయటపడినట్లు ఎస్ఐ ఏ.రంజిత్‌రెడ్డి తెలిపారు. నిందితురాలి వద్ద నుంచి ఆరు తులాల బంగారు ఆభరణాలు, రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోదాడ రూరల్, మే 22 : లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తం మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధి నల్లబండ గూడెం శివారు రామాపురం క్రాస్ రోడ్ 65వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాపురం క్రాస్ రోడ్ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

అర్వపల్లి, మే 22 : విద్యుదాఘాతంతో కూలి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని లోయపల్లిలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలం మంచ్యనాయక్ తండాకు చెందిన లకావత్ సోమ్లా (38) లోయపల్లి గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద వేలాడే తీగలను సరిచేయడానికి స్తంభాన్ని ఏర్పాటు చేయడం కోసం మరికొందరితో కలిసి కూలికి వెళ్లాడు. ట్రాక్టర్ డ్రిల్ మిషన్‌తో గుంత తీశారు. ట్రాక్టర్ పక్కకు జరుగగా పైన ఉన్న విద్యుత్ తీగలకు డ్రిల్ మిషన్ తగిలింది. అదే సమయంలో సోమ్లా డ్రిల్ మిషన్‌ను పట్టుకుని ఉండడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సోమ్లాకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలకు ఆహ్వానం

అర్వపల్లి, మే 22 : మండల పరిధిలోని తిమ్మాపురంలో జూన్ 1న నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్‌కు సూర్య క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులరాపు జనార్దన్‌రెడ్డి బుధవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. జూన్ 1 ఉదయం హనుమాన్ జయంతి వేడుకతో పాటు సీతారాముల కల్యాణంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గణపురం నరేశ్, గుండ యాదగిరి, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండ హరినాథ్, ప్రభాకర్, శేఖర్ పాల్గొన్నారు.

రేపు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

సూర్యాపేట అర్బన్, మే 22 : ఈ నెల 24న జరుగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 2,362 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 11 గంటలు దాటిన తర్వాత నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని పేర్కొన్నారు.

రేపు నేరేడుచర్ల మండల సర్వసభ్య సమావేశం

నేరేడుచర్ల, మే 22 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ లకు మల్ల జ్యోతి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఈత పోటీల్లో హుజూర్‌నగర్ వాసికి కాంస్య పతకం

హుజూర్‌నగర్, మే 22 : హుజూర్‌నగర్‌కు చెందిన పోలేపల్లి శ్రీనివాస్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. పాన్ ఇండియా నేషనల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో బుధవారం నిర్వహించిన స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు శ్రీనివాస్ బుధవారం విలేకరులకు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, పక్కన అదనపు కలెక్టర్ ప్రియాంక, డీఈఓ అశోక్

విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, మే 22 : జూన్ 2 నాటికి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అందించే ఉచిత యునిఫామ్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి యూనిఫామ్ అందజేతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 41,427 మంది విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం నాటికి మొదటి జత పంపిణీ చేయాలన్నారు. ఇప్పటి వరకు 11,576 యూనిఫామ్‌లు కుట్టడం జరిగిందని మిగతావి జూన్ 2 వరకు వందశాతం పూర్తి చేయాలన్నారు. యూనిఫామ్ తయారీ వెంటనే స్థానిక ఎంఈఓలకు అందించాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఓ మదుసూధన్ రాజు, డీఈఓ అశోక్, అడిషనల్ డీఆర్‌ఓలు సురేశ్ పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నె వైద్యాధికారికి షోకాజ్ నోటీస్

నేరేడుచర్ల పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం

నేరేడుచర్ల, మే 22 : మండలంలోని పెంచికల్‌దిన్నె వైద్యాధికారి సీతామహాలక్ష్మి విధులుకు సక్రమంగా హాజరు కానందున షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. బుధవారం నేరేడుచర్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెంచికల్‌దిన్నె వైద్యాధికారి ఎటువంటి అనుమతులు, సమాచారం లేకుండా విధులకు హాజరు కావడం లేదని, నేడు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి విచారణ జరుపగా విషయం నిర్ధారణ అయినట్లు చెప్పారు. దాంతో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆస్పత్రికి వచ్చిన వెంటనే హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని ఆదేశించారు. సంతకాలు చేయకుండా ఎటు వెళ్లినా వారు విధులకు హాజరు కానట్లే అన్నారు. చింతలపాలెం, పాలకవీడు, మద్దిరాల మండలాల్లో పీహెచ్‌సీలను ఏర్పాటు చేసి వైద్యాధికారులను నియమించాలని ప్రభుత్వానికి ప్రతిప్రాదనలను పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వేసవి ఎండల దృష్ట్యా వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా ల్యాబ్‌లను నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవడంతో పాటు ల్యాబ్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నేరేడుచర్ల ప్రాథమిక వైద్యాధికారి నాగిణి సౌమ్యశ్రీ, సిబ్బంది శ్రీనివాస్, నర్సయ్య ఉన్నారు.

బహుజన రాజ్య స్థాపనే లక్ష్యం

● ప్రజా సంఘాల నాయకులు

ప్రభాకర్ స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అర్వపల్లి, మే 22 : అమరుల స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, విప్లవోద్యమ నాయకుడు మండారి ప్రభాకర్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పర్యతాలు, గాజుల శ్రీనివాస్, మాండ్ర మల్లయ్యయాదవ్, బత్తుల వెంకన్న, మందుల విజయ, కుంట్ల ధర్మార్జున్, ఉపేందర్, నర్సయ్య, వెంకట్, వీరస్వామి, తిరుపతి, శంకర్, విజయ్ పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

● పీఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్ష్మి

నేరేడుచర్లలో కరపత్రం ఆవిష్కరిస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

నేరేడుచర్ల, మే 22 : జూన్ 2, 3 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయ